సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 09 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 11.04.2025




# దళారులను నమ్మి మోసపోవద్దు

- రైతులు సన్న బియ్యం సాగు చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోళ్లలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. గురువారం నియోజకవర్గంలోని తానేదార్ పల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వర గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డితో కలిసి కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిందని, అందులో భాగంగా ఈ గ్రామానికి 109 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో దొడ్డు రకం, సన్న రకం, ఎట్టి పరిస్థితుల్లోనూ కలపకూడదని, రెండింటి కల్లాలు వేరుగా ఉండాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కేంద్రానికి రాగానే అదే రోజున మిల్లులకు తరలించాలని సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో 7,698 మంది రైతులకు రూ.14కోట్ల39లక్షల సన్న బియ్యం బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే యాసంగికి కూడా రూ. 500 బోనస్ ఇవ్వనుందని, సన్నాలకు రూ. 2320 మద్దతు ధరతో రూ. 500 బోనస్ అదనంగా అందిస్తోందన్నారు. సన్నాలకు బోనస్ ఎందుకు అంటే రైతులు సన్న బియ్యం సాగు ఎక్కువగా చేయాలనే ఉద్దేశంతో పెట్టుబడిని ఇస్తోందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నియోజకవర్గంలో మొదటి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని, ధాన్యం కొనుగోళ్లలో జిల్లా మూడో స్థానంలో ఉందని, రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రల్లోనే మద్దతు ధరకు విక్రయించుకోవాలని, మధ్యవర్తులకు ఎవరూ కూడా అమ్మకూడదని, తేమ 17 శాతంగా ఉండాలని కోరారు. ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, డీఏఓ రామారావు నాయక్, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హతీరాం, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, ఎంపీడీవో విజయశ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ సీఎస్‌లు శ్రీనివాస్, దేవా, ఆర్ఐ సతీష్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఇది పేదల ప్రభుత్వం

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డితో కలిసి కడియం శ్రీహరి వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన 74 మంది లబ్ధిదారులకు రూ.74 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.



# ఉమామహేశ్వర స్వామి సేవలో డీసీపీ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీఉమామహేశ్వర స్వామి దేవాలయంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారి గంగు సాంబమూర్తి డీసీపీ దంపతులకి ఆశీర్వచనం చేయగా, భక్తులు ప్రకాష్, ప్రభాకర్, రమా, రాణి, ప్రవీణ్, త్రయంబకేష్, చెల్లోజు నవీన్, శ్రీకాంత్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అవగహన లేని ప్రభుత్వం

- యాసంగిలో నీటి కొరతతో పంట నష్టం జరిగింది
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

4 లో


wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయ పరిధిలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ పనులు, అలాగే స్థానిక మండలంలోని తానేదార్ పల్లి గ్రామ పంచాయతీలో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా లబ్ధిదారులతో మాట్లాడారు. భూమి పూజ ఎప్పుడు చేశారు? మొరం ఎక్కడ నుంచి తీసుకొచ్చారు? ఏ ఇసుక ఉపయోగిస్తున్నారు? అని అడుగగా.. ఈ మేరకు 15వ తేదిన భూమి పూజ చేశామని, మొరాన్ని స్థానికంగా తీసుకొచ్చామని, గోదావరి ఇసుకను ఉపయోగిస్తున్నామని కలెక్టర్‌కు లబ్ధిదారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచాలి

**జనగామ, మన చౌరాస్తా :** నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతిని పెంచేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యకలాపాల పనితీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాల పరిధిలోని వివిధ వృత్తి కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతుసేవా సహకార సంఘాలు, పాలఉత్పత్తుల సహకార సంఘాలు, మత్స్యసహకార సంఘాలు, కల్లుగీతకార్మిక సంఘాల ద్వారా విస్తృత సేవలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత సేవలందించడానికి మరిన్ని సహకార సంఘాల ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తి కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను అధికారులతో సమీక్షిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ వ్యాపార పరిధి అవకాశాలను మరింత పెంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని తద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. మత్స్యసహకార సంఘాలు, పాల



ఉత్పత్తుల సహకార సంఘాలు తమ వ్యాపార పరిధిని పెంచుకొని సంబంధిత వృత్తి గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవలసిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, పశుసంవర్ధన శాఖ అధికారి రాధా కిషన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, విజయడైరీ అధికారి సత్యనారాయణ, డిసిసిబి అధికారి అశోక్, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ కమిటీ ఎన్నిక

లింగాలఘణపురం, మన చౌరాస్తా : వడ్డిచెర్ల గ్రామ ముస్లింల సమక్షంలో మజీద్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ సూరజ్, కోశాధికారిగా మహమ్మద్ ఎగ్బాల్, అడ్వైజర్లుగా జలీల్, ఎగ్బల్, అర్షాద్ బాబా, సభ్యులుగా ఫకృద్దీన్, యాకుబ్, సయ్యద్ యాకుబ్, మాషు, జావేద్, పాషా, ఎక్బల్, అజీజ్, యాకుబ్ పాల్గొన్నారు.





# పల్లేర్ల అంగన్‌వాడీలో 'పోషణ పక్షం'

**యాదాద్రి భువనగిరి, మన చౌరాస్తా :** ఆత్మకూర్ (ఎం) మండలంలోని పల్లేర్ల గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాలలో అధిక పోషక విలువగల పదార్థాలు ఉంటాయని గర్భిణీలు, బాలింతలు ఈ ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మాధవి, అండాలు, మేఘాలత, చిన్నారులు, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన పెట్రోల్, డీజిల్

# ధరలను తగ్గించాలి

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరను తగ్గించాలని గురువారం బచ్చన్నపేటలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ... అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెంచకున్నా దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై ధరల భారం మోపుతుందన్నారు. దేశ ప్రజలపై పన్నుల పేరుతో అధిక ధరల పన్నులు వేస్తూ... నడ్డి విరుస్తుందని దేశ ప్రజల పైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ... అలాగే ధరల భారాలు మోపుతూ... పేదల పొట్ట గొడుతూ... అంబానీ ఆదని లాంటి కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తూ... వారికి ఊడిగం చేస్తుందని అన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, గోలకొండ ఈదమ్మ, నాయకులు గుండ రవి, గంధ మల్ల నరసింహ స్వామి, గంగరబోయిన సమ్మయ్య, కుడుదుల సిద్దయ్య, శ్రీపతి మల్లయ్య, బత్తుల బాలయ్య, కొమ్ము శిరీష, కొలుగూరి రాణి, కడప లక్ష్మి, కస్తూరి కవిత నవనీత, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు పాడి పశువులు మృతి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని కట్కూరు గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడడంతో మర్రి కింది ఎల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు, ఒక పాడి గేదె మృతి చెందాయి. సుమారుగా రెండు లక్షలు నష్టం జరిగినట్టు రైతు ఎల్లయ్య తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

## ముస్త్యాలలో జెర్సీ ఆవు మృతి

చేర్యాల : పిడుగు పడి జెర్సీ ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని ముస్త్యాల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కేసిరెడ్డి సురేందర్ రెడ్డి కి చెందిన జెర్సీ ఆవును కట్టివేసి ఉన్న క్రమంలో





ప్రమాదవశాత్తు పిడుగు పడటంతో మృతి చెందింది. తన జీవనాధారమైన పాడి ఆవు మృతి చెందడంతో తన కుటుంబం రోడ్డున పడిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# అండర్ పాస్ కోసం కొనసాతున్న దీక్షలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహ దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం నాటి దీక్షలను ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు కర్రె కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జి కోసం 76 రోజులుగా దీక్షలు చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా సమస్యపై జనగామ కలెక్టర్ రిజ్వాన్ పాషా స్పందించాలని కోరారు. అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. కార్యక్రమంలో బూడిది ప్రశాంత్, సీపీఎం శాఖ కార్యదర్శి సిద్ధిరాల ఉపేందర్, బూడిద సంపత్, మబ్బు రేణుక, మహేశ్వరం అనిత తదితరులు పాల్గొన్నారు.





# పేదలపై భారాన్ని మోపుతున్న కేంద్ర

**చేర్యాల, మన చౌరాస్తా :** ధరలను పెంచుతూ పేద ప్రజలపై మోయలేని భారాన్ని కేంద్ర ప్రభుత్వం వేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద ప్రధాన రహదారిపై గురువారం గ్యాస్ బండలతో సిపిఐ నాయకులు ఆందోళన నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వంట గ్యాసు, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచి మధ్యతరగతి పై భారం మోపుతుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షములో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, వలబోజు నరసింహాచారి, గూడెపు సుదర్శన్, మల్కనీ పార్థు, గజ్జల సురేందర్, బొజ్జ బాలకృష్ణ గౌడ్, మల్లం అంజయ్య, బూరుగు సత్తయ్య, అందె కిరణ్, తిగుళ్ల రాకేష్, బొల్లం స్నేహ, సిరిగిరి రాజు, పల్నాటి కృష్ణ, గోమవరపు నరసయ్య, ఎండి జహులమద్దీన్, యాదగిరి, లచ్చయ్య, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గుడికి భూమి పూజ

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** లింగాలఘణపూరం మండలం నెల్లుట్లలో శ్రీ బీరప్ప కామరతి, అక్క మహంకాళి దేవాలయ నిర్మాణానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నమ్మకానికి, విశ్వసానికి, కష్టపడి పనిచేసే గుణానికి కురుమ కులస్తులు మారు పేరుగా నిలుస్తారని అన్నారు. నెల్లుట్లలో అత్యంత భక్తి శ్రద్ధలతో బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ చేసుకున్న సందర్భంగా కురుమ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కురుమ కులస్తులు విద్యా పరంగా, రాజకీయంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయంగా ఎదగాలని, ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారిని తప్పకుండా ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. బీరప్ప గుడి పక్కనే కురుమ కులస్తులకు రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏడాది లోపు కమ్యూనిటీ హాల్ నిర్మించి మీకు అందిస్తానని హామీ ఇచ్చారు. కురుమ కులస్తులు రాజకీయాలు పక్కన పెట్టి అందరూ ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా, మండల స్థాయి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కురుమ కులస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడే 'అంబేద్కర్ అందరివాడు' బహుజన కవి సమ్మేళనం



**జనగామ, మన చౌరాస్తా :** మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా 'అంబేద్కర్ అందరివాడు' అనే శీర్షికతో బహుజన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు దళిత రత్న, అంబేద్కర్ సేవా పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జనగామలోని స్కాలర్స్ గ్రామర్ స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, జనగామ జిల్లా కమిటీ, సాదిక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జనగామ రచయితల సంఘం, కవులు,కళాకారుల ఐక్య వేదిక, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీ శ్రీ కళావేదిక సమన్వయం జరిగే కవి సమ్మేళనంలో 30 మందికి పైగా కవులు, కవయిత్రులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివశంకర్ కోరారు.




# దెబ్బతిన్న పంటలను పరిశీలన

**చేర్యాల, మన చౌరాస్తా :** వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించినట్లు చేర్యాల మండల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున వడగళ్ల వర్షానికి చేర్యాల మండలంలోని దానంపల్లి, కమలాయపల్లి, అర్జున్ పట్ల గ్రామాలలో వ్యవసాయ అధికారులు రాళ్ళ వర్షం కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించారు. సుమారు రెండు వందల ఎకరాల్లో వరి పంటలు వర్షం కారణంగా నష్టపోయాయని ఆయన తెలిపారు. వారి వెంట ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కానుగుల లక్ష్మికి ప్రభుత్వం నుండి మంజూరైన రూ.13,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ల సహకారముతో చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నరసింహులు, గొల్లపల్లి ఆంజనేయులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.





## అవగహన లేని ప్రభుత్వం..

# పట్టింపు లేని అధికారులు

- యాసంగిలో నీటి కొరతతో పంట నష్టం జరిగింది
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**బచ్చన్న పేట, మన చౌరస్తా :** అవగాహన లేని ప్రభుత్వం పట్టింపులేని అధికారుల వల్లే ఈ యాసంగిలో నీటి కొరత ఏర్పడి పండలు ఎండిపోయాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డి పల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగిలో పండే పంట దారిదాపుగా 30 శాతం వరకే పండిందన్నారు. వానాకాలంలో చెరువులు నింపుకోకపోవడం, యాసంగిలో మోటార్లు 34 రోజుల పాటు ఆపేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వానికి ఒక పద్ధతి, అవగాహన లేకపోవడం అధికారులు కూడా పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. బచ్చన్నపేటకు రావాల్సిన నీరు ఈసారి అందలేదన్నారు. ఈ మండలంలోని ప్రసిద్ధ గుడిచెరువు మొదటి సారి ఎండిపోయిందన్నారు. వానాకాలంలో వర్షాలు పడ్డా లేకపోయినా, ఉన్న చెరువులను నింపుకునేలా ఏర్పాట్లు చేస్తా.. మూడో దశ దేవాదుల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకురావడానికి కచ్చితంగా కృషి చేస్తానని పల్లా భరోసా ఇచ్చారు.

# బ్రిడ్జి పనులు పరిశీలించిన పల్లా

చేర్యాల, మన చౌరాస్తా : జనగామ - సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జినిర్మాణం పనులను గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ బ్రిడ్జి పనులు చేపట్టి చాన్నాళ్లు గడిచినా అర్ధాంతరంగా రోజులతరబడి నిలిపివేస్తుండటంతో దుమ్మూ, దూళి వెదజల్లుతూ ప్రజలు, ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అన్నారు . పనుల్లో జాప్యం కారణాలతో పాటు స్థానికులు, చుట్టుపక్కలవారు పడు తున్న ఇబ్బందులు అడిగితెలుసుకున్నారు. అనంతరం సంబందిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పనుల్లో జాప్యం జరుగుతుండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, నిర్లక్ష్యం తగదంటూ మందలించారు . కడవేరుగు, నాగపురి దారిలో నెలకొన్న ఇక్కట్లుతో పాటు స్థానిక కుడిచెరువుకు వెళ్లే మార్గాలకు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారని అడిగారు. బ్రిడ్జితో పాటు రోడ్డునిర్మాణానికి సంబంధించిన మ్యాపులతో రావాలని సూచించారు. పనులు వేగవంతం చేయించి త్వరితగతిన పూర్తిచేయాలని, పట్టణానికి శోభ ఇనుమడింపచేసేలా తీర్చిదిద్దాలని సూచించగా, 45రోజులలో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కాగా బ్రిడ్జి నిర్మాణం పనుల నేపథ్యంలో కడవేరుగు దారిలోని జనావాసాల కు తాగునీరు రావడం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చగా, మునిసిపల్ కమిషనర్ నాగేందర్ కు తాగు నీరు సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు.





# రాజ్యాంగ పరిరక్షణ యాత్రలను జయప్రదం చేయండి

జనగామ, మన చౌరాస్తా : రాజ్యాంగ పరిరక్షణ కోసం 'జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..' పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయవాలని జనగామ మార్కెట్ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్ కోరారు. గురువారం జనగామ మండలం అడివికేశ్వాపూర్ , వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల్లో సన్నాహ సమావేశం, పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను వివరించారు. కార్యక్రమానికి జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షతన వహించగా జనగామ మండల కో ఆర్డినేటర్ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహ రెడ్డి, టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమౌళి, జనగాం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి , ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, సుధగాని కృష్ణ , సాదం మధుసూదన్, జిల్లా నాయకులు గుండా శ్రీధర్ రెడ్డి, బడికే కృష్ణస్వామి, వల్లాల మల్లేష్, ఎస్సీ సెల్ నాయకులు, బైరగోని చంద్రం, దుర్గేష్ , బనుక ప్రభాకర్, పిడుగు రమేష్, వివిధ గ్రామ అధ్యక్షులు బిక్షపతి, ముక్కెర యాదగిరి, ప్రసాద్, నాయకులు తుపాకుల రాములు, కల్నే ఉప్పలయ్య, వివిధ గ్రామయూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ , రాజు, రాజేష్, శీను, పవన్, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

## అధికారులకు సూచించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, మన చౌరాస్తా :** బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడిరగ్ వ్యవస్థను ప్రవేశ పెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడిరగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈటెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యుర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, 50 శాతం కేసుల్లో అసలు రిపోర్ట్ చేయకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే దత్తత కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.